

## డాక్టర్, యాక్టర్ కావాలనుకున్నవే : శ్రీలీల

సినీ తారల్లో ఇదివరకు చాలామంది డాక్టర్ కాబోయి యాక్టర్ అయ్యానని చెప్పేవాళ్లు. నవతరం కథానాయిక శ్రీలీల మాత్రం డాక్టర్, యాక్టర్ ఈ రెండు వృత్తుల్నీ నాకు నేనుగానే ఎంచుకున్నా అంటోంది. మా ఇంటి వాతావరణం ప్రభావమో ఏమో... పాఠశాల రోజుల్లోనే పెద్దయ్యాక వైద్యురాల్ని కావాలని నాకు నేనుగా నిర్ణయం తీసేసుకున్నా. ఆ దిశగానే నా చదువులు సాగాయి. ఇక నటన అంటారా? నాకు చిన్నప్పట్నుంచీ నాట్యంలో ఉన్న ప్రవేశం నన్ను వేదికలెక్కించింది. ఆ ప్రతిభే నటనవైపూ తీసుకొచ్చింది. ఈ రెండు వృత్తుల ప్రయాణం వేర్వేరుగా అనిపించినా... రెండు కూడా ప్రజలతో ముడిపడినవే కదా. అందుకే రెండింటిపైనా నాకు ఒకే రకమైన ప్రేమ ఉంటుందని చెప్పుకొచ్చింది శ్రీలీల. రొమాంటిక్ ప్రేమకథలన్నా, పీరియాడిక్ కథలన్నా అమితమైన ప్రేమ అని, వాటిల్లో నటించే అవకాశం వస్తే అస్సలు వదులుకోనని చెప్పింది శ్రీలీల.




## డిస్నీలో రానున్న యక్షిణి వెబ్ సీరిస్

ఇప్పటికే డిఫరెంట్ ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ లతో ఓటీటీ అభిమానులకు ఫేవరేట్ గా మారింది డిస్నీ ప్లస్ హాట్ స్టార్. ఈ డిజిటల్ ప్లాట్ ఫామ్ త్వరలో యక్షిణిఅనే మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతోంది. ఈ వెబ్ సిరీస్ ను బాహుబలి ప్రొడక్షన్ హౌస్ 'ఆర్కా మీడియా వర్క్స్' పై శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని నిర్మిస్తున్నారు.ఈ సిరీస్‌తోవేదిక, మంచు లక్ష్మి , రాహుల్ విజయ్, అజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అర్జున ఫాల్గుణ, జోహార్, కోట బొమ్మాళి పీఎస్ వంటి సినిమాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న తేజ మార్ని యక్షిణి సిరీస్ ను రూపొందిస్తున్నారు.రీసెంట్ గా 'యక్షిణి' కమింగ్ సూన్ అంటూ ఈ వెబ్ సిరీస్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఇప్పటి దాకా వచ్చిన సోషియో ఫాంటసీ సినిమాలు, వెబ్ సిరీస్ లకు భిన్నమైన కాన్సెప్ట్ తో 'యక్షిణి'ని రూపొందించారు. ఈ సిరీస్ కు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు. తెలుగు తో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీలో 'యక్షిణి వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది.

# ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిన సినీ ప్రముఖులు

హైదరాబాద్‌లో పలువురు సినీ నటులు తమ కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. జూబ్లీహిల్స్‌లోని ఓబుల్ రెడ్డి పాఠశాలలో హీరో జూనియర్ ఎన్టీఆర్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అల్లు అర్జున్ ఫిల్మ్‌నగర్‌లోని పోలింగ్ కేంద్రంలో ఓటేశారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య ప్రక్రియను విజయవంతం చేయాలని వారు సూచించారు.

### ఓటు వేసిన మెగాస్టార్, ఇతర ప్రముఖులు...

జూబ్లీహిల్స్‌లో సీనియర్ నటుడు చిరంజీవి ఆయన సతీమణి సురేఖ, కుమార్తె సుస్మిత ఓటేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, ప్రజలు, ముఖ్యంగా యువత ముందుకొచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు అనేది హక్కు మాత్రమే కాదని అది మన బాధ్యత అని తెలిపారు. పెద్దసంఖ్యలో ప్రజలు ఇళ్ల నుంచి బయటికి వచ్చి ఓటు వేయాలని కోరారు. సికింద్రాబాద్ పద్మారావునగర్ వాకర్స్ టౌన్‌హాల్‌లో ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల తన కుటుంబ సమేతంగా వచ్చి ఓటు వేశారు. అనంతరం మాట్లాడిన శేఖర్ కమ్ముల ప్రతి పౌరుడు బాధ్యతగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. నానక్‌రామ్ గూడలో హీరో నరేష్ తన ఓటు







హక్కును వినియోగించుకున్నారు. ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో సినీ దర్శకులు రాఘవేంద్రరావు, సినీ హీరో మనోజ్, యాంకర్ ఝాన్సీ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. జూబ్లీహిల్స్ పబ్లిక్‌స్కూల్‌లో మహేశ్‌బాబు దంపతులు ఓటు వేశారు. మరోవైపు జూబ్లీహిల్స్ క్లబ్ పోలింగ్ కేంద్రంలో పరుచూరి గోపాలకృష్ణ, నటుడు నాగచైతన్య, మంచు లక్ష్మీ, శివబాలాజీ దంపతులు, నటుడు నాని, సుమంత్, ఆనంద్ దేవరకొండ తదితరులు ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యస్ఫూర్తిని చాటారు.

### ఓటర్లకు రామ్ చరన్ కీలక పిలుపు

"ఓటర్లందరూ బయటకు వచ్చి ఓటేయాలని హీరో రామ్ చరణ్ పిలుపునిచ్చారు. ఓటు బరువు కాదని మన బాధ్యతగా పేర్కొన్నారు.

హైదరాబాద్ జూబ్లీహిల్స్ క్లబ్‌లో రామ్‌చరణ్, ఉపాసన దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇళ్లల్లో ఉన్న యువత బయటకు వచ్చి ఓటేయాలని తెలిపారు.











Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana.
Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com